క్లుప్తంగా

మంత్రి సురేష్‌ను కలిసిన డీఎస్పీ



మంత్రి సురేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న డీఎస్పీ బాలసుందరరావు

మార్కాపురం: మార్కాపురం డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం.బాలసుందరరావు, రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించిన సన్మానించారు. పశ్చిమ ప్రకాశంలోని ప్రజలకు సత్వర న్యాయం అందించాలని డీఎస్పీకి మంత్రి సురేష్ సూచించారు.

వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలి

మార్కాపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ కిసాన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. రైతుల పక్షపాతిగా జలయజ్ఞంలో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మించారని, రుణమాఫీ చేసి రైతుల హృదయాల్లో నిలిచారని పేర్కొన్నారు. పార్లమెంటులో తీర్మానం చేసి డాక్టర్ వైఎస్సార్‌కు భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రామిరెడ్డి, డేవిడ్, మస్తాన్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొనకనమిట్ల: మండలంలోని వెలుగొండలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ ఏడాది నాలుగో తరగతి, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 23వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 5వ తరగతిలో 80 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో 40 సీట్లు, ఎంపీసీలో 40 సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీన ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

మార్కాపురం టౌన్: మార్కాపురం పురపాలక సంఘం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం గురువారం ఉదయం 11.30 గంటలకు అమరజీవి పొట్టిశ్రీరాములు కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ బుధవారం తెలిపారు. సమావేశంలో పురపాలక సంఘ సాధారణ, మూలధన నిధులకు సంబంధించి 2023–24 సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024–25 బడ్జెట్ అంచనాల ఆమోదం నిమిత్తం కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

బీమా చెక్కు అందజేత

ముండ్లమూరు: మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామానికి చెందిన పమిడిమర్రి ప్రసన్నాంజనేయులు కుటుంబ సభ్యులకు రూ.రెండు లక్షల బీమా చెక్కును బుధవారం బ్యాంకు మేనేజర్ సర్వేశ్ మోహన్ త్రివేది అందజేశారు. ప్రసన్నాంజనేయులు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో 436 రూపాయలతో పీఎం జీవనజ్యోతి పథకంలో ప్రీమియం చెల్లించారు. అనంతరం అనారోగ్యంతో మృతి చెందాడు. బీమా నగదు రెండు లక్షల చెక్కును నామినీ ప్రసన్నాంజనేయులు భార్య సూర్యకుమారికి అందజేశారు. బ్యాంకు సిబ్బంది శాంతిప్రియ, రంగనాయక్, వెంకటరావు పాల్గొన్నారు.

నవదీప్‌కు తాటిపర్తి సంతాపం



సంతాపం వ్యక్తం చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: మండలంలోని చెన్నరాయునిపల్లెలో అనారోగ్యంతో మృతి చెందిన మందా నవదీప్‌కు బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. తక్షణ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, మండల పార్టీ కన్వీనర్ కె.ఓబులరెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పోకెన్ ఇంగ్లిష్

యర్రగొండపాలెం: స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో స్పోకెన్ ఇంగ్లిష్, రైటింగ్ స్కిల్ సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీధర్ నాయుడు బుధవారం తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.ప్రదీప్ శిక్షణ ఇస్తారని, 45 రోజుల పాటు జరిగే సర్టిఫికెట్ కోర్సుపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంప్రదించాలని కోరారు. సెల్: 92900 06280, 79896 47139 నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు.

వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే బలం

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఇన్‌చార్జి డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి
- ఘనంగా వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం



మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వేదికపై డాక్టర్ శివప్రసాదరెడ్డి

దర్శి: కార్యకర్తలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభోత్సవం పట్టణంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యారు. ముందుగా బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోవును కార్యాలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జ్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు కార్యాలయం, ఆఫీసు రూమ్‌లు ప్రారంభించారు. గుమ్మడి కాయలతో దిష్టి తీసి వేదమంత్రాల నడుమ డప్పు వాయిద్యాలతో నిర్వహించిన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, దివంగత ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. వచ్చిన నాయకులు, కార్యకర్తలను ఉదయం నుంచి అల్పాహారం, మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు. పాస్టర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సింహం సింగిల్‌గా వస్తోంది..

అనంతరం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది ఒకే మాట ఒకే జెండా అని అన్నారు. సింహం సింగిల్‌గా వస్తుందని, మాటతప్పని మడమ తిప్పని అజెండానే వైఎస్సార్ సీపీ జెండా అన్నారు. సింగిల్‌గా పోటీ చేసే దమ్ము, ధైర్యం లేక మూడు జెండాలు, అబద్ధపు హామీలతో ఓట్ల కోసం మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు ప్రజల్లోకి వస్తున్నారన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్లు మూడు



సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

సార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకునే చంద్రబాబు పెట్టిన పథకాలు చెప్పి ఎన్నికలకు వచ్చే దమ్ము లేదన్నారు. 2014లో 600పైగా హామీలు ఇచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి పథకాలు ప్రవేశ పెడితే జన్మభూమి కమిటీలు పేదల సొమ్మును పందికొక్కుల్లా దోచుకుతిన్నాయన్నారు. మాటమీద నిలబడే అసలైన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అయితే మటతప్పే నాయకుడు చంద్రబాబు అని కార్యకర్తలు గమనించాలని సూచించారు. నియోజకవర్గంలో 12 సర్వేలు చేస్తే అన్నీ వైఎస్సార్ సీపీ విజయం సాధిస్తుందని తెలిపాయన్నారు. 2024 ఎన్నికల్లో దర్శి ఎమ్మెల్యేగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని, ఏపీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని 175కు 175 సీట్లు గెలుపొందేలా వైఎస్సార్ సీపీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ఎం బాషా, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, దర్శి, దొనకొండ, ముండ్లమూరు, ఎంపీపీలు సుధాఅచ్చయ్య, బొరిగొర్ల ఉషామురళి, సుంకర సునీతా బ్రహ్మానందరెడ్డి, బెల్లం సురేష్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ఎన్ఆర్ఈడీ డైరెక్టర్ సాని కొమ్ము తిరుపతిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఐవీ సుబ్బారెడ్డి, కాపా రమణారెడ్డి, మండల పార్టీ కన్వీనర్‌లు వెన్నపూస వెంకటరెడ్డి, తూము వెంకట సుబ్బారెడ్డి, యన్నాబత్తిన వెంకట సుబ్బయ్య, జేసీఎస్ కన్వీనర్‌లు గుంటు పోలయ్య, బత్తినేని వెంకటేశ్వర్లు, మేరువ సుబ్బారెడ్డి, యాడిక శ్రీనివాసరెడ్డి, ఎదురు కోటిరెడ్డి, జెడ్పీటీసీలు తాతపూడి రత్నరాజు, నుసుం నాగిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ఎంపీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కొరివి ముసలయ్య, సోము దుర్గారెడ్డి, యడమకంటి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షులు వేమిరెడ్డి చెన్నారెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్ రెడ్డి, జగన్నాథం మోహన్‌బాబు, ఆవుల జ్యోతి శివారెడ్డి, తుళ్లూరి బాబూరావు, రవి, మాజీ సాగర్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఇత్తడి దేవదానం, వీరగంథం కోటయ్య, గోళ్లపాటి మోషే, పోశం మధుసూదన్‌రెడ్డి, కోట రామిరెడ్డి, పోశం జయశిహారావు, వెన్నపూస బాపిరెడ్డి, గోను నారాయణరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, కపురం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు దామెర్ల చంద్రం, లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాబు, రహమ్‌తుల్లా పాల్గొన్నారు.

అన్నలా ఆశీర్వదించండి



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అన్నలా ఆశీర్వదించాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కోరారు. బుధవారం పొదిలిలోని సానికొమ్ము శ్రీనివాసరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు సీఎం వైఎస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామంలో పర్యటించి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వాకా వెంకటరెడ్డి, కేవీ రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, జి శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, యక్కలి శేషగిరిరావు, కె.నరసింహరావు, ఉడుముల గురువారెడ్డి, వై.వెంకటేశ్వరరావు, కె.సుబ్బారావు, పులిగోర్ల శ్రీనివాసరావు, గూడూరి వినోద్, బ్రహ్మారెడ్డి, దర్నాసి రామారావు, ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, మోరా అంజిరెడ్డి, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే అన్నా చేయూత

తర్లుపాడు: తర్లుపాడు మండలంలోని పోతలపాడు గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన రాచీటి కిశోర్ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురై కాలిపోవడంతో బాధిత కుటుంబానికి మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు మార్కాపురంలోని తన నివాసంలో రూ.20 వేలు అందించారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, కలుజువ్వలపాడు సచివాలయ కన్వీనర్ మందా కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే రాంబాబు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

పొదిలి రూరల్: మండలంలోని కుంచేపల్లి గ్రామానికి చెందిన మారం కోటిరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,20 లక్షలు మంజూరయ్యాయి. బుధవారం పొదిలిలో గిద్దలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు చేతులమీదుగా లబ్ధిదారుడికి చెక్కు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్శిలో కూడా..

దర్శి: మండలంలో ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్ అని పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం బొట్లపాలెం గ్రామానికి చెందిన గొల్లపాటి ప్రసాద్‌కు 60 వేల రూపాయల చెక్కును, గల్లెపోగు బక్కరామయ్యకు రూ.50 వేల చెక్కు ఆయన అందజేశారు.



చెక్కు పంపిణీ చేస్తున్న అన్నా రాంబాబు

సెమిస్టర్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీధర్‌నాయుడు

యర్రగొండపాలెం: ఆచార్య నాగార్జున యూనివర్శిటీ నిర్వహించిన 3వ సెమిస్టర్ పరీక్షల్లో స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు వృక్ష శాస్త్రంలో ప్రతిభ చాటారు. పెద్దపోగు స్వాతి అనే విద్యార్థిని నూటికి నూరు శాతం మార్కులు సాధించగా సీహెచ్ విజయబాబు 83 శాతం, షేక్ రిజ్వానా, పి.స్వాతి 80 శాతం మార్కులు సాధించారు. విద్యార్థులతో పాటు వీరికి శిక్షణ ఇచ్చిన వృక్ష శాస్త్ర లెక్చరర్ పి.రఘూన్సీని ఆ కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీధర్‌నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పి.ప్రదీప్, లెక్చరర్లు అభినందించారు.

వైభవంగా వసంత పంచమి

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని పలు పాఠశాలల్లో బుధవారం వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. పట్టణంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ అన్నా కృష్ణచైతన్య ఆధ్వర్యంలో సరస్వతీ మాతకు పూజలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అనీల్‌కుమార్, హెచ్ఓడీలు రామ్మోహన్, రాముడు, కిశోర్‌బాబు, అమృతవల్లి తదితరులు పాల్గొన్నారు. వాసవీ విద్యానికేతన్‌లో డైరెక్టర్ రంగయ్య ఆధ్వర్యంలో సుమారు 100 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఓంసాయి వికాస్ విద్యా నికేతన్‌లో కరస్పాండెంట్ పీవీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు రాధారాణి, చలమయ్య పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట



అభయాంజనేయస్వామి విగ్రహం

బేస్తవారిపేట: మండలంలోని ఖాజీపురంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. 54 అడుగుల అభయాంజనేయ స్వామి భారీ విగ్రహం, గణేష్, హనుమాన్‌ల విగ్రహాలను నూతనంగా నిర్మించి దేవాలయంలో ప్రతిష్టించారు. ఆలయంలో యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసం, జ్వాలా దర్శన వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రథసప్తమి ఏర్పాట్లపై సమీక్ష



మాట్లాడుతున్న ఈఓ శ్రీనివాసరెడ్డి

మార్కాపురం టౌన్: ఈనెల 16న తిరుమల తరహాలో మార్కాపురంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామివారి రథసప్తమి వేడుకలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఈఓ జి.శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. స్వామివారి నగరోత్సవానికి సుమారు లక్ష మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్, విద్యుత్, మున్సిపల్ అధికారులు సహకరించాలని కోరారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ సూపరింటెండెంట్ వేణు, విద్యుత్ డీఈ షియా నాయక్, కమిషనర్ రవీంద్ర, పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్, డీటీ పర్వీన్, అగ్నిమాపకశాఖ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్, రథోత్సవ కమిటీ ప్రతినిధులు యక్కలి కాశీవిశ్వనాథం, ఊటుకూరి రామకృష్ణ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

వీరయ్య చౌదరి కుటుంబానికి బూచేపల్లి పరామర్శ



నివాళులర్పిస్తున్న బూచేపల్లి

దొనకొండ: మండలంలోని రుద్రసముద్రం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు వల్లపునేని వీరయ్యచౌదరి భార్య అకాల మరణం పొందారు. విషయం తెలుసుకుని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి బుధవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని శివప్రసాదరెడ్డి హామీ ఇచ్చారు.

రేపు బ్రాహ్మణ సమారాధన

మార్కాపురం రూరల్: ఈ నెల 16న రథసప్తమిని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలో భారీ స్థాయిలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి సప్త వాహన సేవ సందర్భంగా మార్కండేశ్వర స్వామి ఆలయంలో బ్రాహ్మణ సమారాధన ఏర్పాటు చేసినట్లు జగద్గురు ఆదిశంకరాచార్య దేవస్థానం అధ్యక్ష్య కార్యదర్శులు గోపాలుని హరిహరరావు, సోమయాజుల సుబ్బశాస్త్రి తెలిపారు. బుధవారం దేవస్థానం ప్రాంగణంలో పాంప్లెట్‌ను ఆవిష్కరించారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే బ్రాహ్మణ భక్తుల కోసం సమారాధన నిర్వహిస్తున్నామని తెలిపారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వాలిచర్ల కేశవరావు, సంఘ ప్రముఖులు పి.శివకుమార్ శర్మ, కాకర్ల ప్రసాద్, కరివెన సత్రం జాయింట్ సెక్రటరీ కె.రామకృష్ణ, ప్రసాద్, సోమయాజుల హరిప్రసాద్‌శర్మ, రెంటచింతల మధుసూధన శర్మ, జీఎల్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు



ఆయుర్వేద వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: మార్కాపురం ప్రాంత ప్రజలకు మంచి వైద్యసేవలు అందించాలని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అన్నా వెంకటరాంబాబు, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి కోరారు. బుధవారం పట్టణంలో నాగులవరం రోడ్డులోని మీనా మజీద్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన తాజ్ ఆయుర్వేద వైద్యశాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు ఆయుర్వేద వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. డాక్టర్ షేక్ తాజుద్దీన్ ఉల్ హక్‌ను అభినందించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

జంకెను సన్మానించిన వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం: ఏపీఐఐసీ చైర్మన్‌గా నియమితులైన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో పలువురు నేతలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, కౌన్సిలర్ కె.నగేష్, కోఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, ఎమ్ఎస్ రెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు సన్మానించారు. మార్కాపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



జంకెను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఎన్ని పార్టీలు కలిసినా వైఎస్సార్ సీపీదే విజయం

దర్శి: చంద్రబాబు ఎన్ని పార్టీలు కలుపుకొని వచ్చినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మన ఊరు–మన శివన్న కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని సాయినగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలకు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపలో జగనన్న ద్వారా తాము లబ్ధి పొందామని, మా ఓటు జగనన్నకే అంటూ స్థానికులు భరోసా ఇచ్చారు. వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు జగనన్న చేసిన మేలు దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. మీకు మంచి జరిగితేనే ఓటు వేయమనే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఒక్కరే కనిపించారన్నారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం బాషా, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ విమల రామకృష్ణ, మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, ప్రచార కమిటీ కార్యదర్శి అంకబాబు, భాస్కర్, మాజీ సాగర్ ప్రాజెక్టు వైస్ చైర్మన్ సద్ది పుల్లారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కేవీ రెడ్డి పాల్గొన్నారు.



శివప్రసాదరెడ్డి, వెంకాయమ్మకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

మెరుగైన వైద్యం జగనన్న లక్ష్యం



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ వెంకట సుబ్బయ్య

గిద్దలూరు రూరల్: రాష్ట్రంలోని పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే జగనన్న లక్ష్యం అని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కొంగలవీడు రోడ్డు సచివాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటింటా తిరుగుతూ ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సత్వరమే వైద్యం అందించే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్లు షరీఫ్, భార్గవ్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వలి, కౌన్సిలర్లు పెద్దవలి, బాలిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న చైర్మన్ కృష్ణ

సీఎం జగన్ సారథ్యంలో ఆరోగ్య ఏపీ

మార్కాపురం టౌన్: రాష్ట్రంలోని ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఉండకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని పూలసుబ్బయ్య కాలనీ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, కౌన్సిలర్ షెక్షావలి, మైనార్టీ సెల్ నాయకులు కరీముల్లా, సమ్మద్, నాగసుధీర్, నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

దర్శి: నేల సజీవమైందని, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు పాలక మండలి సభ్యులు డాక్టర్ ఎం. మల్లికార్జున్‌రెడ్డి, బి.శ్రీనివాసరెడ్డిలు అన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. ఆయా విభాగాల శాస్త్రవేత్తలను క్షేత్రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నువ్వుల సాగులో ఎస్సీ రైతులకు శిక్షణ ఇచ్చారు. కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వీవీఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకం పెంచుకోవాలన్నారు. ప్రతి రైతు పొలంలో సేంద్రియ వ్యవసాయం అలవాటు చేసుకుంటే దిగుబడులు పెంచుకుని ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. నేల స్వభావం క్రమేపి మారి అధిక దిగుబడులు పెరగడమే కాకుండా ఆరోగ్యదాయక పంటల ఉత్పత్తులు పండుతాయన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.ఉషా, శివ, ఎస్.రామకృష్ణ, టి. వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



క్షేత్రాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు